జగిత్యాల: న్యూజిలాండ్‌లో బతుకమ్మలతో మహిళలు

మల్యాల: మండల కేంద్రంలో బతుకమ్మలతో మహిళలు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

జగిత్యాల, అక్టోబర్ 6: న్యూజిలాండ్‌లోని దక్షిణ కాంటర్‌బరీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రవాస భారతీయ మహిళలు ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఈ వేడుకల్లో గడికప్పుల శేఖర్, జమున, జలపెల్లి రంజిత్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల/మల్యాల, అక్టోబర్ 6: పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బస్టాండ్ ఆవరణలో పెట్టి ఆడిపాడారు. అలాగే, మల్యాల మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రెడ్డి సంఘం ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: బతుకమ్మ ఆడుతున్న ఆర్టీసీ మహిళా ఉద్యోగులు

కొడిమ్యాల: వేదికపై వివేకానంద పాఠశాల విద్యార్థులు

రాయికల్: భూపతిపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 6: మెట్‌పల్లి పట్టణంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాల 2009-10 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు వెల్లుల్ల శివారులోని వీఆర్‌ఎం గార్డెన్స్‌లో, 2010-11 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు కేఎన్ రెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

రాయికల్, అక్టోబర్ 6: భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు రాంచంద్రం, శ్రీనివాస్, మధుసూదన్, కోటేశ్వర్ రావు, గంగాధర్, రమేశ్, మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: వేదికపై వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు

కొడిమ్యాల, అక్టోబర్ 6: పూడూర్ లోని వివేకానంద హైస్కూల్‌లో 2013-14 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కరస్పాండెంట్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ జులై 6: గోదూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కమలాకర్, రాజేశ్, గోపాల్, రమేశ్, శ్రీలత, మాధవి పాల్గొన్నారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ

గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 6: అంతర్గాం గ్రామంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రరీ మాజీ చైర్మన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా సంక్షేమాధికారి సాయిబాబా, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, అక్టోబర్ 6: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ముత్యంపేట గ్రామంలోని అంబేద్కర్ సంఘ భవనంలో బడుగు, బలహీన వర్గాల సామాజిక అభివృద్ధిపై ఇష్టాగోష్ఠి చర్చావేదికను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన సొంత డబ్బులతో అంబేద్కర్ సంఘ కార్యాలయంలో మరో రేకుల షెడ్డు నిర్మిస్తానని, భవిష్యత్‌లో కొండగట్టులో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి మంచి వేతనం వచ్చేలా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీని దర్శించుకొని, పూజలు చేశారు. హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ నీలం రవి, ఎస్ఐ నరేశ్, నాయకులు మ్యాక లక్ష్మణ్, బత్తిని శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి, దొంగ ఆనందరెడ్డి, ముత్యం శంకర్, సంత ప్రకాశ్‌రెడ్డి, గౌతం రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, నక్క అనిల్, గాజుల అజయ్, గొల్కొండ రాజు, మగ్రి లక్ష్మణ్, హరినాథ్ పాల్గొన్నారు.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, అక్టోబర్ 6: కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాల్లోని కొండ చుట్టూ చిలుకూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారి ఆత్మారాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో ఆదివారం గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఘాట్‌రోడ్ మార్గం ద్వారా ఆలయానికి, అక్కడి నుంచి కొండచుట్టూ గల తోవల మీదుగా సుమారు 9 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6: మండలంలోని సత్తక్కపల్లె శివారులో మోర్తాడ్ గ్రామానికి చెందిన అందెస్ ప్రవీణ్(40) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రవీణ్‌కు భార్య, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు. కాగా, ఇప్పటి వరకు ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

సత్యానంద మహర్షి సంచార సత్సంగం

కథలాపూర్, అక్టోబర్ 6: చింతకుంట గ్రామంలోని భగవాన్ సత్యానంద మహర్షి ఆశ్రమంలో ఆదివారం సంచార సత్సంగం, 28వ పుణ్యారాధన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విరాజనందతీర్థస్వామి భక్తులనుద్దేశించి మాట్లాడారు. విశోకతీర్థస్వామి, మాత హరిప్రియ, రామకృష్ణానంద స్వామి, గంగాధర్, గంగారాం, మీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత బోనాలు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 6: వెల్లుల్ల గ్రామంలో ఆదివారం దుర్గామాత బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో చిన్నపోచమ్మ ఆలయం నుంచి బోనాలతో ఊరేగింపుగా గండిహనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్దకు చేరుకున్నారు. బోనాల్లో తెచ్చిన నైవేద్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, 1998-99 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చిన బోనాలను కచీర్ వద్ద గల దుర్గామాతకు మహిళలు భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా డోలు కళాకారులు, పులి వేషధారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అలాగే, వేంపేట, మేడిపల్లి, బండలింగాపూర్, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్, ఆత్మనగర్, ఆత్మకూర్ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.

దుర్గాదేవీ సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 6: ధరూర్‌తో పాటు అంతర్గాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ మండపాల్లో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట లైబ్రరీ మాజీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, మాజీ సర్పంచులు, నాయకులు ప్రభాకర్, నరేశ్, నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, బోనగిరి నారాయణ, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్ మాజీ ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్ తండ్రి బుచ్చన్న, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి బాబాయ్ గడ్డం మల్లయ్య మృతిచెందగా, బాధిత కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ దశరథ రెడ్డి, అడ్వకేట్ శ్రీపాల్ రెడ్డి తదితరులున్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

కొడిమ్యాల, అక్టోబర్ 6: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చలో కలెక్టరేట్ కార్యక్రమానికి మండలంలోని పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం కార్యవర్గం

జగిత్యాల/కలెక్టరేట్, అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలోని మైసమ్మగడ్డ (విద్యానగర్) మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోస్కుల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాచమల్ల రాజేందర్, కోశాధికారిగా అలిశెట్టి శంకర్, ఉపాధ్యక్షుడిగా ఇప్ప హరీశ్, సహాయ కార్యదర్శిగా కొక్కు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా కట్ట రాజేందర్, జంగిలి ధర్మేందర్, డిండిగాల శ్రీనివాస్, కాశెట్టి మధుకర్, సుంకరి రవి, సిద్ధం మురళి, చీర్నెని శేఖర్, గోపు రాజేశ్ ఎన్నికయ్యారు. కాగా, నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సలు

ధర్మపురి, అక్టోబర్ 6: ధర్మపురి మండలానికి చెందిన 40 మందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని రేకుర్తి కంటి దవాఖానలో ఆదివారం కంటి శస్త్ర చికిత్సలు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాపర్తి నర్సయ్య, రమేశ్, రాజన్న, డాక్టర్ రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, ఇనుగంటి వెంకటేశ్వర్‌రావు, మోహన్, రవీందర్, సర్జారావ్, హరినాథ్, శ్రీనివాస్, రాంకిషన్, వెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి

సారంగాపూర్, అక్టోబర్ 6: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అర్పల్లి గ్రామానికి చెందిన పడిగెల రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ రావు ఆదివారం తెలిపారు. రవీందర్ రెడ్డి నియామకంపై చింతల గంగాధర్, తన్నీరు సత్యంరావు, నాచుపెల్లి రెడ్డి, సింగారావు, పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రక్తదాన శిబిరం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 6: పైడిమడుగు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నవదుర్గ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ స్టార్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామంలోని యువతీయువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి లయన్స్‌క్లబ్ సభ్యులు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు కుందారపు మహేందర్, పోతని శ్రీలత, కొమ్ముల తిరుపతిరెడ్డి, పోతని ప్రవీణ్‌కుమార్, కుందారపు ప్రేమలత, రఘుపతిరావు, విద్య, వినయ్, రాజేందర్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 6: ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆకునూరి మురళిని కోరారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆకునూరి మురళి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గొల్లపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయుడు మడప శ్రీనివాస్ తయారు చేసిన 70 పేజీల డాక్యుమెంటరీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు పని చేయడం వల్ల విద్యార్థులకు గుణాత్మకమైన విద్య నందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. ఈ సమావేశంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజోజి భూమయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పాలెపు శివరామకృష్ణ, సందుపట్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

జగిత్యాల, అక్టోబర్ 6: జగిత్యాలకు చెందిన కొత్తపల్లి మల్లయ్య అనే వృద్ధుడిని తన ఇద్దరు కొడుకులు శనివారం ఇంటి నుంచి గెంటి వేయడంతో జిల్లా సీనియర్ సిటీజన్స్ ఫోరం అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను ఆశ్రయించాడు. దీంతో తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయం మల్లయ్య కొడుకుల వద్దకు హరి అశోక్‌కుమార్ సంఘం ప్రతినిధులతో వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చారు. దీంతో తల్లిదండ్రుల పోషణ, బాగోగులు చూసుకుంటామని మల్లయ్య కొడుకులు సమ్మతి పత్రం రాసిచ్చి, ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్, ఉపాధ్యక్షులు పీసీ హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, బొబ్బటి కరుణ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సారంగాపూర్, అక్టోబర్ 6: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. నాగునూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేసినప్పుడే ఆయనకు అదే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

సారంగాపూర్, అక్టోబర్ 6: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన తిరుకోవెల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల 1994-97 డిగ్రీ బ్యాచ్ మిత్రులు రూ. 45 వేలు సేకరించి ఆదివారం శ్రీనివాస్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శ్రీనివాస్, సత్యం, సురేశ్, కాంతారావు, నర్సయ్య, చందు, వెంకటేశ్, భీమన్న, శ్రీదీప్, లక్ష్మీనారాయణ, ధర్మయ్య, ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వెల్గటూర్, అక్టోబర్ 6: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో చెగ్యాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయ్, అక్షయ, త్రిషణ్య ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు పీడీ మహేశ్ తెలిపారు. విద్యార్థులను ఆదివారం ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మీరామ్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

గీత కార్మికుడికి గాయాలు

ధర్మపురి, అక్టోబర్ 6: బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామానికి చెందిన ముంజాల మనోహర్‌గౌడ్ ఆదివారం సాయంత్రం కల్లు గీయడానికి ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు తాడు తెగి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కాగా కుటుంబసభ్యులు జగిత్యాలలోని దవాఖానకు తరలించారు.

రోలర్ స్కేటింగ్ పోటీలకు చిన్నారి ఎంపిక

జగిత్యాల రూరల్, అక్టోబర్ 6: జగిత్యాలకు చెందిన అమృత వర్షిణి జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. కాగా, అమృత వర్షిణిని పలువురు అభినందించారు.

అలరించిన కళాకారుల నృత్య రూపకాలు

కోరుట్ల, అక్టోబర్ 6: పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం వెంకటేశ్వర పిన్నంశెట్టి కళాక్షేత్రం ఆధ్వర్యంలో దసరా సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాకారులు చేసిన ఆంధ్ర నాట్యం, కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన నృత్య కళాకారులకు నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పిన్నంశెట్టి మధు, డాక్టర్ కళాకృష్ణ, లక్ష్మణస్వామి, సంతోష్, జయప్రద, సూర్య, భానుమూర్తి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

జగిత్యాల/ధర్మపురి/మల్లాపూర్/మారుతీనగర్/గొల్లపల్లి/సారంగాపూర్/కోరుట్ల/కోరుట్లరూరల్/రాయికల్, అక్టోబర్ 6: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల్లో ఆదివారం భక్తులు కుంకుమ పూజ నిర్వహించారు. మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హనుమాన్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపంలో గోపూజ మహోత్సవం, లలితా సహస్ర నామ పారాయణం, బతుకమ్మ, దాండియా ఆడారు. గొల్లపల్లిలోని హన్‌మాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారు కూష్మాండ దేవీ (అన్నపూర్ణ దేవీ) అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నల్ల సతీశ్ రెడ్డి-నీరజ (లత) దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ధర్మపురిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు చేశారు. రామలింగేశ్వరాలయంలోని శారదాదేవీ మండపంలో అమ్మవారు శాకాంబరి, కూష్మాండ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం శ్రీయోగ, ఉగ్ర నారసింహస్వామి ఉత్సవమూర్తులను హనుమత్ వాహనంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. పూజల్లో దేవస్థానం సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ, పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, రాజగోపాల్‌శర్మ, అర్చకులు పాల్గొన్నారు. అలాగే, ధర్మపురి పట్టణంలోని న్యూటీటీడీ కల్యాణ మండపంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ, నారంభట్ల ప్రశాంత్, జన్మంచి వంశీ, కశోజ్జుల బాలకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మీ ఆలయ ఆవరణలో కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారు కూష్మాండ అవతారం, శాకాంబరీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సారంగాపూర్, బీర్‌పూర్, కోరుట్ల, రాయికల్ మండలాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా రమేశ్

సారంగాపూర్, అక్టోబర్ 6: ఆర్యవైశ్య సంఘం బీర్‌పూర్ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా రేగొండ రమేశ్, గౌరవాధ్యక్షుడిగా అక్కనపెల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా అక్కినపెల్లి రాము, కోశాధికారిగా గుండ రమేశ్, సలహాదారుగా కాసం వేణు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా మండల విద్యాధికారి నాగభూషణం, మాజీ అధ్యక్షుడు పాత రమేశ్ వ్యవహరించారు. కార్యక్రమంలో గుండ రమేశ్, ఎలగందుల అశోక్, అక్కినపెల్లి శ్రీనివాస్, కాసం మల్లేశం, గుండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

పెగడపల్లి, అక్టోబర్ 6: విజయదశమి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని మల్యాల సీఐ నీలం రవి పేర్కొన్నారు. పెగడపల్లి మండలం నంచర్లలోని రామాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద ఆదివారం ఆయన ఎస్ఐ రవికిరణ్‌తో కలిసి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, దుర్గామాత ఊరేగింపు వేడుకలను నిర్వాహకులు, ప్రజలు శాంతియుతంగా జరుపుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, పోలీస్ కానిస్టేబుల్ సంపత్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల, అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలోని పావని కంటి దవాఖానలో ఆపీ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 17 మంది పేదలకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేశారు. అనంతరం వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు సత్తి రెడ్డి, ఏనుగుల రాజు, మాజీ సర్పంచ్ నారాయణ రావు, దవాఖాన సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 6: మెట్‌పల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా నితిన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కాగా, ట్రస్టు వ్యవస్థాపకుడు సత్యనారాయణను మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, ఒజ్జెల బుచ్చిరెడ్డి, గంగాధర్, మొరపు గంగాధర్, భీమనాతి సత్యం, హనుమాండ్లు, రత్నాకర్, ముజీబ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

'శావా' ఊరేగింపునకు బందోబస్తు కల్పించాలి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 6: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించే ప్రహ్లాద సహిత లక్ష్మీనృసింహ స్వామి ఉత్సవమూర్తి (శావా) ఊరేగింపునకు పోలీసు బందోబస్తు కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు ఆదివారం మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవికి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కాగా, పాత ఆచారం ప్రకారమే శావా ఊరేగింపు జరుపుకోవాలని, పోలీసు భద్రత కల్పిస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వెల్గటూర్, అక్టోబర్ 6: ఎండపల్లి మండలం గుల్లకోట ఐకేపీ సెంటర్ మూలమలుపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం సాయంపేట గ్రామానికి చెందిన సాయి (25) మృతి చెందాడు. కాగా, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆదర్శం రాజారాంపల్లి, కీచులాటపల్లి గ్రామస్తులు

- 11 ఏళ్లుగా కలిసి దుర్గామాత నవరాత్రోత్సవాలు

పెగడపల్లి, అక్టోబర్ 6: పెగడపల్లి మండలం రాజారాంపల్లి, కీచులాటపల్లి గ్రామాల ప్రజలు 11 సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రోత్సవాలను కలిసి నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. న్యూ గోల్డెన్ ఈగల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు గ్రామాలకు కలిపి ఒకే దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

రాజారాంపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో భవానీ దీక్షాపరులు

25వ సారి రక్తదానం

పెగడపల్లి, అక్టోబర్ 6: నందగిరి గ్రామ పంచాయతీ కారోబార్ పన్నాటి గంగాధర్ ఆదివారం 25వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పు లచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ప్రతిమ దవాఖానలో చికిత్స పొందుతుండగా, 'బీ' పాజిటివ్ రక్తం అవసరమైంది. మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున్న గంగాధర్ దవాఖానకు వెళ్లి రక్తదానం చేశాడు. గంగాధర్‌ను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, కార్యదర్శి మధు, గ్రామస్తులు అభినందించారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

మల్యాల, అక్టోబర్ 6: రామన్నపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు వెల్మ లక్ష్మారెడ్డి ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోగా, ఆదివారం ఆయనను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేర్వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, చిట్టెం భూమయ్య, స్వామిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

సారంగాపూర్, అక్టోబర్ 5: లచ్చనాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తపల్లిని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆదివారం జగిత్యాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన పంచాయతీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

నేడు కంటి వైద్య శిబిరం

గొల్లపల్లి, అక్టోబర్ 6: గొల్లపల్లిలోని రెడ్డి సంఘ భవనంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిని నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఈవోకు సత్కారం

సారంగాపూర్, అక్టోబర్ 6: బీర్‌పూర్ మండల విద్యాధికారిగా నియామకమైన సిరుప నాగభూషణంను ఆదివారం ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు పాత రమేశ్, అక్కినపెల్లి రాజన్న, శ్రీనివాస్, రాము, మల్లేశం, శేఖర్, అశోక్, గంగన్న, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-AII

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

పాస్ పోర్ట్ పోయినది
నేను పన్యాల రాజిరెడ్డి తండ్రి:హన్మంతరెడ్డి గ్రామం. రామన్నపల్లె మండలం తంగళ్ళపల్లి నాయొక్క ఇ-6709720 నెంబర్ గల పాస్ పోర్ట్ రామన్న పల్లె నుండి సిరిసిల్ల బస్టాండ్ కు బైకు పై వెళుతుండగా ఎక్కడో పడిపోయింది. దొరికిన వారు సంప్రదించగలరు.
సెల్ : 9908062659

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189